శ్రీ మాత్రే నమః

శ్రీసూక్త విధానంతో గౌరీ దేవిని పూజించే విధానం ఇది. ఈ గౌరీ పూజను స్త్రీలు రోజూ ఇంట్లో చేసుకోవాలి. ఎవరు ఈ పూజను నిత్యం చేస్తారో వారి ఇంట సకల శుభాలు జరుగుతాయి. అటువంటి పూజను తెలియని వారికి తెలియపరచటం కోసం నాకు సంకలనం చేసే అవకాశాన్ని ఆ అమ్మ వారే కలిగించారని భావిస్తున్నాను. కనుక అత్యంత శ్రద్ధతో తప్పులు లేకుండా రాయడానికి ప్రయత్నిస్తున్నాను. (ఎక్కడైనా టైపాటులు, పొరపాటులు ఉంటే తెలియజేయండి సవరిస్తాను) నేడు అనేక పుస్తకాలలో వివరణతో సహా ఇస్తున్నప్పటికినీ అనేక పదదోషాలతో కూడి ఉంటున్నాయి. అటువంటి వాటిని చదవమని నా అనుకునే వారికి సూచించ లేక నేనే స్వయంగా టైపు చేసి మీ ముందు ఉంచుతున్నాను. ఏ ఒక్కరికి ఉపయోగ పడినా నా ప్రయత్నం ఫలించినట్లే. ఈ అవకాశం నాకు లభించడం నా అదృష్టం. శ్రీసూక్త విధానముతోనూ, దేవిని ప్రార్థిస్తున్న శ్లోకాలతోనూ ఉన్నది కనుక ఇది స్త్రీ స్వరూప దేవతలకు మాత్రమే ఉపయోగించే పూజ అవుతుంది. పురుష స్వరూప దేవతలకు పురుష సూక్త విధానంతో వేరే పూజా విధానం త్వరలో రాస్తాను. -----------నమః అని ఖాళీ ఇచ్చిన చోట మీరు పూజించే దేవత పేరు చెప్పుకోవాలి. (ఉదా: ఓం హ్రీం శ్రీం మంగళ గౌర్యై నమః శ్రీ గౌరీ దేవ్యై నమః , శ్రీ లలితా దేవ్యై నమః)

చదువరుల సౌలభ్యం కొరకు మంత్రములను కాషాయపు రంగులోను, శ్లోకములను ఆకు పచ్చ రంగులోను, సంస్కృత వాక్యాలను నీలం రంగులోను, చేయవలసిన విధానమును నలుపు రంగులోను ఉంచాను. మంత్రములను స్వరముతో చదవాలి. ఆస్వరం టైపు చేయుటకు నా వద్ద తగిన సౌకర్యము లేక వదిలి వేశాను. స్వరం తెలియని వారు మంత్రములను వదిలి శ్లోక విధానములో మాత్రమే పూజ చేయడం ఉత్తమం.

ఏదైనా పూజ చేసే టప్పుడు ముందుగా గణపతిని పూజించి తరువాత ఇష్టదేవతా పూజను చేయాలి. కుదరని పక్షంలో కనీసం గణపతి ప్రార్థనను చేసి మొదలు పెట్టాలి.

శ్రీ గౌరీ పూజా ప్రారంభః



గణపతి ప్రార్ధన :

శుక్లాంబరధరం విష్ణుం శశి వర్ణం చతుర్భుజం |

ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే | |

పార్వతీ పరమేశ్వర ప్రార్ధన :

వాగర్ధా వివ సంపృక్తౌ వాగర్ధః ప్రతిపత్తయే |

జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ||

గురు ప్రార్థన :

గురు ర్బ్రహ్మ గురు ర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః|

గురు స్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః|| శ్రీ గురుభ్యో నమః హరిః ఓం ||

ఆచమ్య|

ఓం కేశవాయ స్వాహా |(అని నీటిని తాగాలి)

ఓం నారాయణాయ స్వాహా |(అని నీటిని తాగాలి)

ఓం మాధవాయ స్వాహా| (అని నీటిని తాగాలి, పిదప ఆ ఎంగిలి చేతిని కడగాలి)

ఓం గోవిందాయ నమః|ఓం విష్ణవే నమః|ఓం మధుసూదనాయ నమః|ఓం త్రివిక్రమాయ నమః|ఓం వామనాయ నమః|ఓం శ్రీధరాయ నమః|ఓం హృషీ కేశాయ నమః|ఓం పద్మ నాభయ నమః|ఓం దామోదరాయ నమః|ఓం సంకర్షణాయ నమః|ఓం వాసుదేవాయ నమః|ఓం ప్రద్యుమ్నాయ నమః|ఓం అనిరుద్ధాయ నమః|ఓం పురుషోత్తమాయ నమః|ఓం అధోక్షజాయ నమః|ఓం నారసింహాయ నమః| ఓం జనార్ధనాయనమః|ఓం ఉపేంద్రాయ నమః| ఓం హరయే నమః| ఓం శ్రీ కృష్ణాయ నమః|| ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః|

యశ్శివో నామ రూపాభ్యాం యాదేవీ సర్వ మంగళా|

తయో సంస్మరణాత్పుంసాం సర్వతో జయ మంగళం||

తదేవ లగ్నం సుదినం తదేవ తారా బలం చంద్ర బలం తదేవ|

విద్యా బలం దైవ బలం తదేవ లక్ష్మీ పతే తేంఘ్రియుగం స్మరామి||

సర్వదా సర్వ కార్యేషు నాస్తి తేషాము మంగళం|

యేషాం హృదిస్థో భగవాన్ మంగళాయతనం హరిః|

ఆపదామప హర్తారం దాతారం సర్వ సంపదాం|

లోకాభిరామం శ్రీ రామం భూయో భూయో నమామ్యహం||

సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే|

శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణి నమోస్తుతే||

శ్రీ లక్ష్మీ నారాయణాభ్యాం నమః |ఉమా మహేశ్వరాభ్యాం నమః| వాణీ హిరణ్య గర్భాభ్యాం నమః| శచీ పురందరాభ్యాం నమః| అరుంధతీ వశిష్ఠాభ్యాం నమః| శ్రీ సీతా రామాభ్యాం నమః| మాతా పితృభ్యో నమః| సర్వేభ్యో మహా జనేభ్యో నమః|

భూతోచ్చాటన: (ఈ క్రింది మంత్రము చెప్పి ఆక్షితలను వాసన చూసి వెనుకకు వేయాలి. అందువల్ల మనము చేసే సత్కర్మలకు ఆటంకం కలిగించే భూతములు తొలగి పారిపోతాయి)

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః యేతే భూమి భారకాః| యేతేషామవిరోధేన బ్రహ్మ కర్మ సమారభే||

ప్రాణా యామము : ఓం భూః |ఓం భువః| ఓగ్ం సువః| ఓం మహః| ఓం జనః| ఓం తపః| ఓగ్ం సత్యం| ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి| ధియోయోనః ప్రచోదయాత్| ఓమాపోజ్యోతీరసోమృతం బ్రహ్మ భూర్భు వస్సు వరోమ్||

అని మనసులో జపిస్తూ ప్రాణా యామము చేయాలి.

సంకల్పం: (ఆంధ్ర ప్రదేశ్ లో ఉండే వారికి, ప్రధానంగా హైదరాబాద్ వారికి మాత్రమే ఈ సంకల్పం పనికి వస్తుంది. మిగతా ప్రదేశాల వారు మీ ప్రాంత పురోహితులని సంప్రదించగలరు)

మమోపాత్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం। శుభే శోభనే ముహూర్తే। శ్రీ మహా విష్ణో రాజయా। ప్రవర్తమానస్య। అద్య బ్రహ్మణః। ద్వితీయ పరార్ధే। స్వేతవరాహ కల్పే। వైవస్వత మన్వంతరే। కలియుగే। ప్రథమ పాదే। జంబూ ద్వీపే। భారత వర్షే। భరత ఖండే। మేరోర్దక్షిణ దిగ్భాగే। శ్రీశైలస్య.........ప్రదేశే। క్రిష్ణా గోదావర్యోర్మధ్యదేశే। (ఇది ప్రదేశాన్ని బట్టి మారుతుంది) శోభన గృహే। సమస్త దేవతా బ్రాహ్మణ హరి హర గురు చరణ సన్నిధౌ। అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన .... సంవత్సరే। .... ఆయనే। .... ఋతౌ। .... మాసే। .... పక్షే। .... తిథౌ। .... వాసరే। శుభ నక్షత్రే । శుభ యోగే। శుభ కరణే। ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ।

శ్రీమాన్ .... గోత్రః। .... నామధేయః। మమ ధర్మ పత్నీ సమేతః। (ఆడవారు అయితే మమ భర్తృ సమేతః)

శ్రీమతః .... గోత్రస్య। .... నామధెయస్య। ధర్మపత్నీ సమేతస్య।

అహం మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీ గౌరీ దేవీమ్ ఉద్దిశ్య। శ్రీ గౌరీ దేవీ ప్రీత్యర్థం। మమ శ్రీ గౌరీ దేవీ అనుగ్రహ ప్రసాద సిద్ధ్యర్థం। శ్రీ మహా కాళీ మహా లక్ష్మీ మహా సరస్వతీ స్వరూప శ్రీ గౌరీ దేవీ షోడశోపచార పూజాం కరిష్యే ।।తదంగ కలశారాధనం కరిష్యే । అని చెప్పి అక్షతలు నీరు వదలాలి.

కలశారాధనమ్: కలశం గంధ పుష్పాక్షతైరభ్యర్చ్య। కలశే ఉదకం పూరయిత్వా। కలశస్యోపరి హస్తం నిధాయ।

ఆకలశేషుధావతి పవిత్రే పరిషిచ్యతే। ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే।

కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్ర స్సమాశ్రితః।

మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృ గణాస్మృతాః।

కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా।

ఋగ్వేదోథ యజుర్వేద సామవేదోహ్యథర్వణః।

అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః||

ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ ఆపోన్నమాపో2మృతమాపస్సమ్రాడాపో విరాడాపస్స్వరాడాపశ్చన్దాగ్ స్యాపో జ్యోతీ గ్ ష్యాపో యజుగ్ ష్యాపస్సత్యమాపస్సర్వా దేవతా ఆపో భూర్భు వస్సువరాప ఓమ్|

(ఆ కలశములోని నీటి యందు గంగా మొదలైన సప్త నదులు ఆవాహన అయినట్లుగా భావించి ఈ క్రింది శ్లోకములను చదవాలి.)

గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి|

నర్మదే సింధు కావేర్యౌ జలేస్మిన్ సన్నిధిం కురు||

ఆయాంతు శ్రీ గౌరీ దేవీ పూజార్థం మమ దురితక్షయ కారకాః| కలశోదకేన పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య| దేవం ఆత్మానంచ సంప్రోక్ష్య| (కలశములోని నీటిని పూజా ద్రవ్యముల యందు, దేవుని యందు, తన యందు చల్లవలెను.)

ప్రాణప్రతిష్ఠ : ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణ మిహనో ధేహి భోగమ్| జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరంత మనుమతే మృళయానస్స్వస్తి| అమృతం వైప్రాణా అమృతమాపః ప్రాణానేవ యథాస్థానముపహ్వాయతే|| ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం క్షం హం సః శ్రీ మంగళ గౌరీ దేవతా స్థిరాభవతు| వరదా భవతు| సుప్రసన్నా భవతు|

(మనసులో అమ్మా నిన్ను సేవింప దలచి మా గృహమునకు ఆహ్వానిస్తున్నాను. ఈ కలశము/విగ్రహము నందు నీవు ఆవాహన కావలసినది. అని భావన చేయాలి. ఆ కలశము/విగ్రహము మీద అక్షతలు వేయవలెను)

1.అథ ధ్యానం:

సకుంకుమ విలేపనా మళిక చుంబి కస్తూరికామ్

సమందహసితేక్షణాం సశర చాప పాశాంకుశామ్।

అశేష జనమోహినీ మరుణమాల్యభూషాంబరామ్

జపాకుసుమ భాసురాం జపవిధౌ స్మరేదంబికామ్।।

దెవీం షోడశ వర్షీయాం శాశ్వత్ సుస్థిరయౌవనామ్।

బింబోష్ఠీం సుదతీం శుద్ధాం శరత్పద్మనిభాననామ్

శ్వేత చంపక వర్ణాభాం సునీలోత్పలలోచనామ్।

జగద్ధాత్రీంచ దాత్రీంచ సర్వేభ్యః సర్వసంపదామ్

సంసార సాగరే ఘోరే జ్యోతీరూపాం సదా భజే।।

-----------నమః ధ్యాయామి। **మనసులో అమ్మవారి రూపాన్ని ధ్యానించాలి.**

2.ఆవాహనం:

హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజామ్ ।

చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ ।।

ఏణాంకానల భానుమండల లసచ్ఛ్రీచక్ర మధ్యే స్థితాం

బాలార్కద్యుతి భాసురాం కరతలైః పాశాంకుశౌ బిభ్రతీమ్ ।

చాపం బాణమపి ప్రసన్న వదనాం కౌసుంభ వస్త్రాన్వితాం

తాంత్వాం చంద్రకళా వతంసమకుటాం చారుస్మితాం భావయే||

-----------నమః ఆవాహయామి| (అమ్మా నేను నిన్ను పూజించ తలచి మా గృహమునకు ఆహ్వానిస్తున్నాను. నీవు వచ్చి నా పూజను స్వీకరించి నన్ను అనుగ్రహించ వలసినది. అని భావన చేసి) అక్షతలు కలశము లేదా విగ్రహముపై వేయవలెను. (ఇక్కడ కలశము అంటే ప్రధాన కలశం. అంటే సత్యనారాయణ వ్రతంలో వలే దేముని పటము ముందు కలశము పెట్టి, దానిపై కొబ్బరికాయను ఉంచి, దానిమీద వస్త్రమును ఉంచుతారు.)

3.ఆసనం:

తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామినీమ్ |

యస్యాం హిరణ్యం విందేయం గామశ్వంపురుషానహమ్ ||

కల్లోలోల్లసి తామృతాబ్ధిలహరీ మధ్యే విరాజన్మణి|

ద్వీపే కల్పక వాటికా పరివృతే కాదంబవాట్యుజ్వలే|

రత్న స్తంభ సహస్ర నిర్మిత సభామధ్యే విమానోత్తమే|

చింతారత్న వినిర్మితం జనని తే సింహాసనం భావయే||

-----------నమః నవరత్నఖచిత సువర్ణ సింహాసనం సమర్పయామి| (అమ్మా! నీవు ఈ ఆసనమును అలంకరించ వలసినది అని భావించి అమ్మవారిని ఉంచిన ఆసనముపై) అక్షతలు చల్లవలెను.

4.పాద్యం:

అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాదప్రభోదినీమ్ |

శ్రియం దేవీముపహ్వాయే శ్రీర్మా దేవీజుషతామ్ ||

ఈశానాదిపదం శివైకఫలదం రత్నాసనం తే శుభం

పాద్యం కుంకుమ చందనాది భరితం చార్ఘ్యం సరత్నాక్షతైః।

శుద్ధైరాచమనీయకం తవ జలైర్భక్త్యా మయా కల్పితం

కారుణ్యామృత వారిధే తదఖిలం సంతుష్టయే కల్పతామ్॥

-----------నమః పాదయోః పాద్యం సమర్పయామి। (అమ్మా! నీ పాదముల కొరకు ఈ నీటిని స్వీకరించు అని భావించి) కలశము లోని (ఆచమనం చేసిన పాత్రకాక మరొక పాత్రకు అలంకారం చేశారు కదా అందులోని) నీటిని అమ్మ వారికి చూపించి క్రింద పళ్లెములో వదలవలెను.

5.అర్ఘ్యం:

కాంసోస్మి తాం హిరణ్యప్రాకారా మార్ద్రాం జ్వలంతీం తృప్తాం తర్పయన్తీమ్ ।

పద్మే స్థితాం పద్మవర్ణాంతామి హోపహ్వయే శ్రియమ్ ॥

భాగీరథ్యాది సలిలం నానాతీర్థ సమన్వితం।

కర్పూర గంధసంయుక్తం అర్ఘ్యంతుభ్యందదామ్యహమ్॥

-----------నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి।

(అమ్మా! నీ హస్తముల కొరకు ఈ నీటిని స్వీకరించు అని భావించి) కలశము లోని నీటిని అమ్మ వారికి చూపించి క్రింద పళ్లెములో వదల వలెను.

6.ఆచమనీయం:

చన్ద్రాం ప్రభాసాం యశసా జ్వలతీం శ్రియం లోకే దేవజుష్టా ముదారామ్ ।

తాం పద్మినీమీం శరణ మహం ప్రపద్యే2లక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే ॥

పూర్ణచంద్ర సమానాభే కోటి సూర్య సమప్రభే।

గృహాణాచమనం దేవి నిర్మల రుచి పూరకం||

-----------నమః ముఖే ఆచమనీయం సమర్పయామి| (అమ్మా! నీ ఆచమనము కొరకు ఈ నీటిని స్వీకరించు అని భావించి) కలశము లోని నీటిని అమ్మ వారికి చూపించి క్రింద పళ్లెములో వదల వలెను.

మధుపర్కం:

స్వర్ణ పాత్రె స్సమానీతం దధిఖండ మధుప్లుతం|

మధుపర్కం గ్రహాణేదం మయాదత్తం సురేశ్వరీ||

-----------నమః మధుపర్కం సమర్పయామి| (అమ్మా! ఈ చల్లని మధుపర్కమును స్వీకరించు అని భావించి) పెరుగు,తేనె/బెల్లంకలిపి అమ్మవారికి చూపి పళ్లెములో వదలవలెను. (దూరమునుండి వచ్చిన అతిధికి, ప్రయాణ బడలిక,వేడి తగ్గడం కోసం మజ్జిగ ఇవ్వడం వంటిది ఈ మధుపర్కం ఇవ్వడం)

7.స్నానం:

పంచామృత స్నానం: ఈ క్రింది మంత్రములు చదువుతూ (అమ్మా! నీ స్నానము కొరకు ఈ పంచామృతములను, కొబ్బరి నీటిని స్వీకరించు అని భావించి) పంచామృతములను, కొబ్బరినీటిని అమ్మవారిపై పుష్పముతో కొద్ది కొద్దిగా చల్లవలెను.

పాలు : ఓం ఆప్యాయస్వ సమేతు తే విశ్వతః సోమ వృష్ణియం| భవా వాజస్య సంగధే||

పెరుగు : ఓం దధిక్రాప్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః| సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగంషి తారిషత్||

నెయ్యి : ఓం శుక్రమసి జ్యోతిరసి తేజో సి దేవో వః సవితోత్పునా త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోః సూర్యస్య రస్మిభిః||

తేనె : ఓం మధువాతా ఋతాయతే మధుక్షరంతి సింధవః| మాధ్వీర్నస్సంత్వోషధీః| మధు నక్తముతోషసి మధుమత్పార్థివగ్ం రజః| మధు ద్యౌ రస్తునః పితా| మధుమాం నో వనస్పతిర్మధుమాగ్ం అస్తు సూర్యః| మాధ్వీర్గావో భవంతు నః||

పంచదార : ఓం స్వాదుః పవస్య దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ సుహవేతునామ్నే। స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః।।

కొబ్బరినీళ్లు : యాః ఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చపుష్పిణీః। బృహస్పతి ప్రసూతా స్తానో ముఞ్చన్త్వగ్ంహసః।।

లక్ష్యే యోగిజనస్య రక్షిత జగజ్జాలే విశాలేక్షణే

ప్రాలేయాంబు పటీర కుంకుమ లసత్కర్పూర మిశ్రోదకైః।

గోక్షీరైరపి నారికేళ సలిలైః శుద్ధోదకైర్మంత్రితైః

స్నానం దేవి ధియా మయైతదఖిలం సంతుష్టయే కల్పతామ్।।

-----------నమః పంచామృత స్నానం సమర్పయామి।

శుద్ధోదక స్నానం: ఈ క్రింది మంత్రము చదువుతూ (అమ్మా స్నానము కొరకు ఈ నీటిని స్వీకరించు అని భావించి) కలశములోని నీటిని అమ్మవారిపై చిన్న పుష్పముతో చల్ల వలెను.

ఆదిత్యవర్ణే తపసో2ధిజాతో వనస్పతిస్తవ వృక్షో2థ బిల్వః।

తస్య ఫలాని తపసా నుదన్తు మాయా న్తరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః।।

ఆపోహిష్ఠామయోభువస్తాన ఊర్జే దధాతన। మహేరణాయచక్షసే। యోవశ్శివతమోరస స్తస్య భాజయతే హనః। ఉశతీరివమాతరః। తస్మా అరఙ్గమామవో యస్యక్షయాయ జిన్వథ। ఆపోజనయథాచనః।।

నమస్తేస్తు జగన్మాతః వరదే విశ్వమాతృకే। ఇదం శుద్ధోదక స్మానం స్వీకురుష్వ దయామతే।।

-----------నమః శుద్ధోదక స్నానం సమర్పయామి। స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి।

కలశంలో నీటిని అమ్మ వారికి చూపించి పళ్లెములో వదలవలెను.

8.వస్త్రం:

ఉపైతు మాం దేవసఖః కీర్తిశ్చ మణినా సహ ।

ప్రాదుర్భూతో2స్మి రాష్ట్రే2 స్మిన్ కీర్తి మృద్ధిం దదాతు మే ।।

హ్రీంకారాంకిత మంత్రలక్షితతనో హేమాచలాత్సంచితైః

రత్నైరుజ్వల ముత్తరీయ సహితం కౌసుంభ వర్ణాంశుకమ్।

ముక్తా సంతతి యజ్ఞ సూత్రమమలం సౌవర్ణతంతూద్భవం

దత్తం దేవి ధియా మయైతదఖిలం సంతుష్టయే కల్పతామ్।।

-----------నమః వస్త్ర యుగ్మం సమర్పయామి। వస్త్ర యుగ్మానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి। (అమ్మా! నీ అలంకరణ కోసం ఈ వస్త్రమును స్వీకరించు అని భావించి) వస్త్రమును గానీ, ప్రత్తితో చేసిన వస్త్రమును గానీ సమర్పించాలి. కలశంలో నీటిని అమ్మ వారికి చూపించి పళ్లెములో వదలవలెను.

9.యజ్ఞోపవీతం:

క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీం నాశయామ్యహమ్ ।

అభూతి మసమృద్ధిఞ్చ సర్వాన్నిర్ణుద మే గృహాత్ ।।

నమస్తుభ్యం జగద్ధాత్రి చంద్ర కోటి మనోహరే।

ఉపవీతమిదందేవి గృహాణత్వం ప్రసీదమే।।

-----------నమః స్వర్ణ యజ్ఞోపవీతం సమర్పయామి। యజ్ఞోపవీతానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి।

అమ్మా ఈ యజ్ఞోపవీతమును స్వీకరించు అని భావించి, యజ్ఞోపవీతమును గానీ ప్రత్తితో చేసిన యజ్ఞోపవీతమును గానీ సమర్పించాలి. కలశంలో నీటిని అమ్మ వారికి చూపించి పళ్లెములో వదలవలెను.

ఆభరణం:

హంసై రప్యతిలోభనీయ గమనే హారావళీముజ్జ్వలాం

హిందోళద్యుతి హేమపూరితతరే హేమాంగదే కంకణే।

మంజీరౌ మణికుండలౌ మకుట మప్యర్ధేందు చూడామణిం

నాసామౌక్తిక మంగుళీయకటకౌ కాంచీమపి స్వీకురు।।

-----------నమః నవరత్నమయ ఆభరణాని సమర్పయామి। ఆభరణాలు (గాజులు మొ..వి) సమర్పించ వలెను.

10.గంధం:

గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్ ।

ఈశ్వరీగ్ం సర్వభూతానాం తా మిహోపహ్వయే శ్రియమ్ ।।

సర్వాంగే ఘనసారకుంకుమఘన శ్రీగంధ పంకాంకితం

కస్తూరీ తిలకం చ ఫాలాఫలకే గోరోచనాపత్రకమ్।

గండాదర్శన మండలే నయనయోర్దివ్యాంజనం తే2ర్పితం

కంఠాబ్జే మృగనాభి పంక మమలం త్వత్ప్రీతయే కల్పతామ్।।

-----------నమః దివ్యశ్రీ చందనం సమర్పయామి। (అమ్మా! ఈ శ్రీ చందనమును స్వీకరించు అని భావించి) పుష్పముతో గంధమును చల్లవలెను.

హారిద్రాచూర్ణం:

హారిద్రా చూర్ణమేతద్ధి స్వర్ణ కాంతి విరాజితం।

దీయతే చ మహాదేవి కృపయా పరి గృహ్యతాం।।

-----------నమః హారిద్రాచూర్ణం (పసుపు) సమర్పయామి।

కుంకుమాచూర్ణం:

కైలాస వాసినీ దేవి కస్తూరి తిలకాధరే।

కాళినీ గిరిజాదేవి కుంకుమాన్ మాతృకర్పయే।।

-----------నమః కుంకుమ కజ్జలాది సుగంధ ద్రవ్యాణి సమర్పయామి। కుంకుమ మొదలగు సుగంధ ద్రవ్యములు సమర్పించ వలెను.

అక్షతాన్:

ఉద్యద్భాను సహస్రాభే జగన్మాతః కృపాకరే।

స్వర్ణాక్షతామయాదత్తాః కృపయా పరిగృహ్యతాం।।

-----------నమః సువర్ణాక్షతాన్ సమర్పయామి। (అక్షతలు అంటే క్షతము కానివి. అంటే విరగనివి.)

పుష్పం:

మనసః కామ మాకూతిం వాచస్సత్యమశీమహి । పశూనాగ్ం రూపమన్నస్య మయి శ్రీః శ్రయతాం యశః ।।

కల్హారోత్పల మల్లికా మరువకైః సౌవర్ణ పంకేరుహైః

జాతీ చంపక మాలతీ వకుళకైః మందార కుందాదిభిః।

కేతక్యా కరవీరక్తైః బహువిధైః క్లప్తాస్స్రజో మాలికాః

సంకల్పేన సమర్పయామి వరదే సంతుష్టయే కల్పతామ్||

-----------నమః పుష్పాణి సమర్పయామి| (పుష్పములు సమర్పించవలెను) అక్షతైః పుష్పైః పూజయామి| (అక్షతలతోను, పుష్పములతోను, కుంకుమతోనూ పూజించ వలెను.)

అథ అంగపూజా : ఉమాయై నమః పాదౌ పూజయామి| గౌర్యై నమః జంఘే పూజయామి| పార్వత్యై నమః జానునీ పూజయామి| జగన్మాత్రే నమః ఊరూ పూజయామి| జగత్ప్రతిష్ఠాయై నమః కటిం పూజయామి| మూల ప్రకృత్యై నమః నాభిం పూజయామి| అంబికాయై నమః ఉదరం పూజయామి| అన్నపూర్ణాయై నమః స్తనౌ పూజయామి| శివసుందర్యై నమః వక్షః పూజయామి| మహాబలాయై నమః బాహూన్ పూజయామి| వరప్రదాయై నమః హస్తాన్ పూజయామి| కంబు కంఠ్యై నమః కంఠం పూజయామి| బ్రహ్మవిద్యాయై నమః జిహ్వాం పూజయామి| శాంకర్యై నమః ముఖం పూజయామి| శివాయై నమః నేత్రే పూజయామి| రుద్రాణ్యై నమః కర్ణౌ పూజయామి| సర్వమంగళాయై నమః లలాటం పూజయామి| సర్వేశ్వర్యై నమః శిరః పూజయామి| మంగళ గౌర్యై నమః సర్వాణ్యంగాని పూజయామి||

గౌరీ అష్టోత్తరము

ఓం గౌర్యై నమః| ఓం గణేశ జనన్యై నమః| గుహాంబికాయై| జగన్నేత్రే| గిరితనూభవాయై| వీరభద్రప్రసువే| విశ్వవ్యాపిణ్యై| విశ్వరూపిణ్యై| అష్టమూర్త్యాత్మికాయై| అష్టదారిద్రశమన్యై| శివాయై| శాంభవ్యై| శాంకర్యై| బాలాయై| హైమవత్యై| పార్వత్యై| పాపనాశిన్యై| నారాయణాంశజాయై| నిత్యాయై| నిర్మలాయై| అంబికాయై| హిమాద్రిజాయై| వేదాంతలక్షణాయై| కర్మబ్రహ్మమయ్యై| గంగాధరకుటుంబిన్యై| మృడాన్యై| మునిసంసేవ్యాయై| మాలిన్యై| మేనకాత్మజాయై| కుమార్యై| కన్యకాయై| దుర్గాయై| కలిదోషవిఘాతిన్యై| కాత్యాయన్యై| భద్రదాయిన్యై| మాంగళ్యదాయిన్యై| సర్వమంగళాయై| మంజుభాషిణ్యై| మహేశ్వర్యై| మహామాయాయై| మంత్రారాధ్యాయై| మహాబలాయై| సత్యై| సర్వమయ్యై| సౌభాగ్యదాయిన్యై| కామకలనాయై| కాంక్షితార్థప్రదాయై| చంద్రార్కాయుతతాటంకాయై| చిదంబరశరీరిణ్యై| శ్రీచక్ర వాసిన్యై| దేవ్యై| కామేశ్వరపత్న్యై| కమలాయై| మురారిప్రియార్థాంగ్యై | పుత్రపౌత్రవరప్రదాయై| పుణ్యాయై| కృపాపూర్ణాయై| కళ్యాణ్యై| కమలాయై| అచింత్యాయై| త్రిపురాయై| త్రిగుణాంబికాయై| పురుషార్థప్రదాయై| సత్యధర్మ రతాయై| సర్వరక్షిణ్యై|

శశాంకరూపిణ్యై। సరస్వత్యై। విరజాయై । స్వాహాయై। స్వధాయై। ప్రత్యంగిరాంబికాయై। ఆర్యాయై। దాక్షాయిణ్యై। దీక్షాయై। సర్వవస్తూత్తమోత్తమాయై। శివాభినామధేయాయై। శ్రీవిద్యాయై। ప్రణవార్ధస్వరూపిణ్యై। హ్రీంకార్యై। నాదరూపాయై। సుందర్యై। షోడశాక్షరదీపితాయై। మహాగౌర్యై। శ్యామలాయై। చండ్యై। భగమాలిన్యై। భగళాయై। మాతృకాయై। శూలిన్యై। అమలాయై। అన్నపూర్ణాయై। అఖిలాగమసంస్తుతాయై। అంబాయై। భానుకోటిసముద్యతాయై। శీతాంసుకృతశేఖరాయై। సర్వకాల సుమంగళ్యై। సోమశేఖర్యై। అమరసంసేవ్యాయై। అమృతైశ్వర్యై। సుఖసచ్చిత్సుధాసారాయై। బాల్యారాధితభూతిదాయై। హిరణ్యాయై। ఓం సూక్ష్మాయై నమః। ఓం హరిద్రాకుంకుమారాధ్యాయై నమః। ఓం సర్వభోగప్రదాయై। ఓం మార్కండేయవరప్రదాయై నమః।

ఇక్కడ 108 లేదా 1008 నామములు జపిస్తూ, కుంకుమ లేదా పూలతో అమ్మవారిని పూజించ వచ్చు.

11.ధూపం:

కర్దమేన ప్రజాభూతా మయి సంభవ కర్దమ ।

శ్రియం వాసయ మే కులే మాతరం పద్మమాలినీమ్ ।।

హంతారం మదనస్య నందయసియై రంగైరనంగోజ్జ్వలై

ర్యైర్భృంగావళినీలకుంతల భరైర్బధ్నాసి తస్యాశయమ్।

తానీమాని తవాంబ కోమలతరాణ్యామోదలీలాగృహా

ణ్యామోదాయ దశాంగ గగ్గులు ఘృతైర్ధూపైరహంధూపయే।।

-----------నమః ధూపం సమర్పయామి। సాంబ్రాణి లేదా అగరుబత్తి చూపించాలి.

12.దీపం:

ఆపస్సృజంతు స్నిగ్ధాని చిక్లీత వస మే గృహే ।

ని చ దేవీం మాతరం శ్రియం వాసయ మే కులే ||

లక్ష్మీముజ్జ్వలయామి రత్ననివహైర్భాస్వత్తరే మందిరే

మాలా రత్న నిడంబితైర్మణిమయ స్తంబేషు సంభావితైః|

చిత్రైర్హాటకపుత్రికాకరధృతై గ్గవ్యైర్ఘృతై ర్వర్ధితై

ర్దివ్యైర్దీపగణైర్ధియా గిరిసుతే త్వత్ప్రీతయే కల్పతామ్||

-----------నమః దీపం దర్శయామి| ధూప దీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి|

దీపమును చూపవలెను. కలశంలో నీటిని అమ్మ వారికి చూపించి పళ్లెములో వదలవలెను.

13.నైవేద్యం:

ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం పిఙ్గళాం పద్మమాలినీమ్ |

చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ మావహ ||

హ్రీంకారేశ్వరి తప్తహాటకకృతైః స్థాలీ సహస్రైర్భృతం

దివ్యాన్నం ఘృతసూపశాకభరితం చిత్రాన్న భేదం తథా|

దుగ్ధాన్నం మధుశర్కరాదధి యుతం మాణిక్య పాత్రే స్థితం

మాషాపూప సహస్రమంబ సఫలం నైవేద్యమావేదయే||

ఓం భూర్భువస్సువః| తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి| ధియోయోనః ప్రచోదయాత్| (నైవేద్యము మీద నీళ్లు చల్లాలి) సత్యంత్వర్తేన (సూర్యాస్తమయం తరువాత అయితే "ఋతంత్వా సత్యేన") పరిషించామి| (అంటూ ఆపదార్థము చుట్టూ నీళ్లు తిప్పాలి) అమృతమస్తు| అమృతోపస్తరణమసి|(అని ఒక ఉద్ధరిణెడు నీళ్లు అమ్మకు చూపి క్రింద పళ్లెములో వదలాలి) -----------నమః -----------నైవేద్యం

సమర్పయామి। ఓం ప్రాణాయ స్వాహా। ఓం అపానాయ స్వాహా। ఓం వ్యానాయ స్వాహా। ఓం ఉదానాయ స్వాహా। ఓం సమానాయ స్వాహా। (అని చెప్తూ కళ్లుమూసుకుని నైవేద్యమును అమ్మకు చేతితో తినిపిస్తున్నట్లుగా చూపించాలి)నివేదనకు పండ్లు, కొబ్బరికాయ, పరమాన్నం,పిండివంటలు,పులగము మొదలగునవి యధాశక్తిగా సమర్పించ వలెను. అమ్మా! నాశక్తి కొలదీ సమర్పించు ఈ నివేదనను స్వీకరించు అని, కళ్లు మూసుకుని అమ్మవారు ప్రీతితో నైవేద్యమును స్వీకరిస్తున్నట్లుగా భావించ వలెను.

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి।అమృతాపిధానమసి। ఉత్తరాపోశనం సమర్పయామి। హస్తౌ ప్రక్షాళ యామి। పాదౌ ప్రక్షాళ యామి। పునరాచమనీయం సమర్పయామి। నైవేద్యము అయిన తరువాత అమ్మవారు చేతులు శుభ్రపరచుకొనుటకు, పాదములు శుభ్రపరచుకొనుటకు, దాహము తీర్చుకొనుటకు కలశంలో నీటిని 5 సార్లు అమ్మ వారికి చూపించి పళ్లెములో వదలవలెను.

14.తాంబూలం:

ఆర్ద్రాం యఃకరిణీం యష్టిం సువర్ణాం హేమమాలినీమ్ ।

సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ మావహ ।।

సచ్ఛాయై ర్వరకేతకీదళరుచా తాంబూలవల్లీదలైః

పూగైర్భూరిగుణై స్సుగంధి మధురైః కర్పూర ఖండోజ్జ్వలైః।

ముక్తా చూర్ణ విరాజితైర్బహువిధైర్వక్త్రాంబు జామోదకైః

పూర్ణా రత్న కళాచికా తవ ముదే న్యస్తా పురస్తాదుమే।।

-----------నమః తాంబూలం సమర్పయామి। తాంబూల సేవనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి।

3 తమల పాకులు, 2 వక్కలు, పండ్లు తాంబూలముగా సమర్పించవలెను. కలశంలో నీటిని అమ్మ వారికి చూపించి పళ్లెములో వదలవలెను.

15.నీరాజనం:

తామ్మ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీమ్ ।

యస్యాం హిరణ్యం ప్రభూతం గావోదాస్యో2శ్వాన్ విందేయం పురుషానహమ్ ।।

కన్యాభిః కమనీయకాంతిభి రలంకారామలారా ర్తికా

పాత్రే మౌక్తిక చిత్ర పఙ్క్తి విలసత్కర్పూరదీపాళిభిః।

తత్తత్తాళ మృదంగ గీత సహితం నృత్యత్పదాంభోరుహం

మంత్రా రాధన పూర్వకం సువిహితం నీరాజనం గృహ్యతామ్।।

-----------నమః ఆనంద కర్పూర నీరాజనం సమర్పయామి। నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి।

కర్పూర హారతి వెలిగించి అమ్మవారికి చూపుతూ ఆ వెలుగులో అమ్మవారి దివ్య మంగళ విగ్రహాన్ని దర్శించి, ఆ పూలతో,కుంకుమతో అలంకరింపబడిన అమ్మవారి రూపాన్ని మనసులో ముద్రించుకోవలెను. కలశంలో నీటిని అమ్మ వారికి చూపించి పళ్లెములో వదలవలెను.

16.మంత్రపుష్పం:

పుష్పము అక్షతలు పట్టుకుని లెచినుంచుని అమ్మవారిని ఈ క్రింది విధంగాస్తుతించవలెను.

ప్రణోదేవీ సరస్వతీ వాజేభిర్వాజినీవతీ ధీనామవిత్ర్యవతు ।

వాగ్దేవ్యైచ విద్మహే బ్రహ్మ పత్నీచ ధీమహి। తన్నో వాణీః ప్రచోదయాత్ ।।

యశ్శుచిః ప్రయతో భూత్వా జుహుయా దాజ్యమన్వహమ్ ।

శ్రియః పంచ దశర్చం చ శ్రీకామస్సతతం జపేత్ ॥

ఆనందః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః ।

ఋషయస్తే త్రయః పుత్రాః స్వయం శ్రీరేవ దేవతా ॥

పద్మాననే పద్మ ఊరూ పద్మాక్షీ పద్మసంభవే ।

త్వం మ్మాం భజస్వ పద్మాక్షీ యేన సౌఖ్యం లభామ్యహమ్ ॥

అశ్వదాయీ చ గోదాయీ ధనదాయీ మహాధనే ।

ధనం మే జుషతాం దేవీం సర్వకామార్థసిద్ధయే ॥

పుత్రపౌత్ర ధనం ధాన్యం హస్త్యశ్వాజావిగోరథమ్ ।

ప్రజానాం భవసి మాతా ఆయుష్మంతం కరోతు మామ్ ॥

చంద్రాభాం లక్ష్మీ మీశానాం సూర్యాభాం శ్రియమీశ్వరీం ।

చంద్ర సూర్యాగ్ని సర్వాభాం శ్రీమహాలక్ష్మీముపాస్మహే ॥

ధన మగ్నిర్ధనం వాయుర్ధనం సూర్యో ధనం వసుః ।

ధన మింద్రో బృహస్పతి ర్వరుణం ధన మశ్నుతే ॥

వైనతేయ సోమం పిబ సోమం పిబతు వృత్రహా ।

సోమం ధనస్య సోమినో మహ్యం దదాతు సోమినీ ॥

న క్రోధో న చ మాత్సర్యం న లోభో నాశుభా మతిః ।

భవంతి కృతపుణ్యానాం భక్తానాం శ్రీసూక్తం జపేత్సదా ||

వర్షంతు తే విభావరి దివో అభ్రస్య విద్యుతః |

రోహంతు సర్వబీజాన్యవ బ్రహ్మ ద్విషో జహి ||

పద్మప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మదళాయతాక్షి |

విశ్వప్రియే విష్ణు మనోనుకూలే త్వత్పాదపద్మం మయి సన్నిధత్స్వ ||

యా సా పద్మాసనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షీ

గంభీరావర్తనాభి స్తనభర నమితా శుభ్ర వస్త్రోత్తరీయా |

లక్ష్మీర్దివ్యైర్గజేంద్రై ర్మణిగణ ఖచితై స్స్నాపితా హేమకుంభైః

నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే సర్వమాంగళ్యయుక్తా ||

లక్ష్మీం క్షీర సముద్ర రాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం

దాసీభూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాం |

శ్రీమన్మంద కటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్రగంగాధరాం

త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్ ||

సిద్ధలక్ష్మీర్మోక్షలక్ష్మీర్జయలక్ష్మీస్సరస్వతీ |

శ్రీలక్ష్మీర్వరలక్ష్మీశ్చ ప్రసన్నా మమ సర్వదా ||

వరాంకుశౌ పాశమభీతిముద్రాం కరైర్వహంతీం కమలాసనస్థాం |

బాలార్క కోటి ప్రతిభాం త్రినేత్రాం భజేహమాద్యాం జగదీశ్వరీం తామ్ ||

సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే ।

శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే ॥

ఓం మహాదేవ్యై చ విద్మహే విష్ణుపత్నీ చ ధీమహి ।

తన్నో లక్ష్మీః ప్రచోదయాత్ ॥

ఓం జాతవేదసే సునవామ సోమ మరాతీయతో నిదహాతి వేదః ।
స నః పర్షదతి దుర్గాణి విశ్వా నావేవ సింధుం దురితాఽత్యగ్నిః ॥ ౧॥
తామగ్నివర్ణాం తపసా జ్వలన్తీం వైరోచనీం కర్మఫలేషు జుష్టామ్ ।

దుర్గాం దేవీగ్ం శరణమహం ప్రపద్యే సుతరసి తరసే నమః ॥ ౨॥
అగ్నే త్వం పారయా నవ్యో అస్మాంథ్స్వస్తిభిరతి దుర్గాణి విశ్వా ।
పూశ్చ పృథ్వీ బహులా న ఉర్వీ భవా తోకాయ తనయాయ శంయోః ॥ ౩॥
విశ్వాని నో దుర్గహా జాతవేదః సింధునన నావా దురితాఽతిపర్షి ।
అగ్నే అత్రివన్మనసా గృణానో2స్మాకం బోధ్యవితా తనూనామ్ ॥ ౪॥
పృతనా జితగ్ం సహమానముగ్రమగ్నిగ్ం హువేమ పరమాథ్సధస్థాత్ ।
స నః పర్షదతి దుర్గాణి విశ్వా క్షామద్దేవో అతి దురితాఽత్యగ్నిః ॥ ౫॥
ప్రత్నోషి కమీడ్యో అధ్వరేషు సనాచ్చ హోతా నవ్యశ్చ సత్సి ।
స్వాంచాగ్నే తనువం పిప్రయస్వాస్మభ్యం చ సౌభగమాయజస్వ ॥ ౬॥
గోభిర్జుష్టమయుజో నిషిక్తం తవేంద్ర విష్ణోరనుసంచరేమ ।
నాకస్య పృష్ఠమభి సంవసానో వైష్ణవీం లోక ఇహ మాదయంతాం ॥ ౭॥
ఓం కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి । తన్నో దుర్గిః ప్రచోదయాత్ ॥

-----------నమః సువర్ణ దివ్య మంత్రపుష్పం సమర్పయామి ।

చేతిలోని అక్షతలు, పూలు అమ్మ వారిపై వేయవలెను

ప్రదక్షిణ నమస్కారం : మరల పుష్పము, అక్షతలు పట్టుకుని ఈ క్రిది విధంగా చదువుతూ ఆత్మప్రదక్షిణము చేయవలెను

యానికానిచ పాపాని జన్మాంతరకృతానిచ

తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే।

పాపోహం పాప కర్మాహం పాపాత్మా పాపాసంభవః

త్రాహిమాం కృపయాదేవి శరణాగత వత్సలే।

అన్యధా శరణం నాస్తి త్వమేవశరణం మమ

తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్ష పరమేశ్వరి।। -----------నమః ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి।

సాష్టాంగ నమస్కారం:

ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తధా।

పద్భ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోష్టాంగముచ్యతే।।

-----------నమః సాష్టాంగ నమస్కారాం సమర్పయామి।

(అని చెప్పి సాష్టాంగ నమస్కారం చేయవలెను. అమ్మవారిని మనసులో స్మరిస్తూ, ఆ తల్లి పాదములను మీచేతులు తాకినట్టుగా, ఆ అమ్మ మిమ్ములను ప్రేమతో ఆశీర్వదించినట్టుగా భావన చేయవలయును. పొట్ట, శిరసు, కనులు, మనసు, వాక్కు, పాదములు, చేతులు, చెవులు అను ఎనిమిదింటి (నేలకు తాకునట్లుగా చేసి) చేత నమస్కారము చేయుట సాష్టాంగ నమస్కారం. స్త్రీలు మోకాళ్లపై మాత్రమె చేయవలెను.)

అపరాధ నమస్కారం:

(అమ్మా! మానవులమై పుట్టిన మేము కలి ప్రభావంచేత తెలిసో,తెలియకో అనేక అపరాధములు చేస్తూ ఉంటాము. అలా తెలిసీ తెలియక చేసిన అపరాధములను పుత్ర/పుత్రీ వాత్సల్యముతో క్షమించి సదామమ్ము కాపాడు దేవీ..! అనే భావనతో ఈ క్రింది శ్లోకములను చదవవలెను)

అపరాధ సహస్రాణి క్రియంతే అహర్నిశం మయా।

దాసోయమితిమాం మత్వా క్షమస్వ పరమేశ్వరి।।

-----------నమః అపరాధ నమస్కారం సమర్పయామి।

నమస్కారం :

హ్రీంకార త్రయసంపుటేనమనునోపాస్య త్రయీమౌళిభిః

వాక్యైర్లక్ష్యతనో తవ స్తుతి విధౌ కోవా క్షమేతాంబికే

సల్లాపాః స్తుతయః ప్రదక్షిణశతం సంచార ఏవాస్తు మే

సంవేశో నమసస్సహస్రమఖిలం సంతుష్టయే కల్పతామ్

-----------నమః నమస్కారం సమర్పయామి।

రాజోపచారములు:

లక్ష్మీర్మౌక్తిక లక్ష కల్పిత సిత చ్ఛత్రం తు ధత్తే రసా

దింద్రాణి చరతిశ్చ చామరవరౌ ధత్తే స్వయం భారతీ

వీణామేణవిలోచనాస్సుమనసో నృత్యంతి సంరాగవ

ద్భావైరాంగిక సాత్త్వికైః స్ఫుటతరం మాతస్తదాకర్ణ్యతామ్

-----------నమః ఛత్రం సమర్పయామి। చామరైర్వీజయామి। గీతం శ్రావయామి। అశ్వానారోహయామి। గజానారోహయామి। సమస్త రాజోపచార భక్త్యోపచారాన్ సమర్పయామి।

ఛత్రము, చామరము మొదలైనవి సమర్పించాలి. గీతములు ఆలపించాలి. అశ్వములు, గజముల పై ఊరేగించినట్లుగా (అవి అందరికీ అందుబాటులో ఉండవుకనుక) భావన చేసి అక్షతలు సమర్పించాలి.

యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు।

న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమంబికాం।।

మంత్ర హీనం క్రియా హీనం భక్తి హీనం మహేశ్వరీ।

యత్పూజితం మయాదేవి పరిపూర్ణం తదస్తుతే।।

అనయధ్యాన ఆవాహనాది షోడశోపచారపూజయా

భగవతీ సర్వాత్మికా శ్రీ గౌరీ దేవీ సుప్రీతాసుప్రసన్నా వరదా భవతు।

ఉద్వాసనం:

యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమా న్యాసన్

తేహనాకం మహిమానస్సచన్తే యత్ర పూర్వే సాధ్యాస్సన్తి దేవాః

ఆవాహనం నజానామి నజానామి విసర్జనం।

పూజావిధిం నజానామి క్షమస్వ పరమేశ్వరి।।

-----------నమః ఉద్వాసయామి।

(ఉద్వాసన అంటే అమ్మవారిని సాగనంపడం. ఇక్కడ విచిత్రం చూడండి. "అమ్మా! నిన్ను ఆవాహనం చేయడమూ నాకు తెలియదు, ఉద్వాసన చేయడమూ నాకు తెలియదు, అసలు నిన్ను పూజించడమే నాకు తెలియదు ఏమైనా అపరాధములుంటే క్షమించు తల్లీ." అని పైశ్లోకంలో ప్రార్థిస్తున్నాము. అంటే మన ఇంటికి వచ్చిన మనకు అత్యంత ప్రీతి పాత్రమైన వ్యక్తి ఇంటి నుండి వెళుతుంటే ఏవిధంగా మాట్లాడతామో అలాగే ఉంది కదా!? ఎంత వినయం,విధేయతా ఉంటే ఈ మాటలు అనగలుగుతాము? అందుకే పూజ చేయడం సరిగా వస్తే " సాటి మనిషితో ఎలా మెలగాలి? ఎలా ప్రేమించాలి? '' అనే విషయం మనకు బాగా తెలిసినట్టే అని నేను భావిస్తాను.) ప్రాణ ప్రతిష్ఠ చేస్తే ఉద్వాసనా చేయాలి. అది ఎప్పుడు చేయాలన్నది మీ సంకల్పాన్ని బట్టి ఉంటుంది. నవరాత్రులు పూజ నిర్వహిస్తానని సంకల్పం చేస్తే పదవరోజు ఉదయం పూజానంతరం ఉద్వాసన చెప్పాలి. ఇక రోజు ఇంట్లో చిన్న విగ్రహానికి చేసే నిత్య పూజకు మంత్ర పూర్వక ఆవాహన విసర్జన అవసరం లేదు.

-----------నమః యధాస్థానం ప్రవేశయామి। శోభనార్థం పునరాగమనాయచ। అని అమ్మవారిపై అక్షతలు వేసి ఉద్వాసనా చేయాలి. కొంత సేపు మౌనంగా ప్రార్థించాలి. ధ్యానం చేయాలి.

ఆ తరువాత (పళ్లెములో వదిలిన) తీర్థమును, నివేదన చేసిన ప్రసాదమును ప్రీతితో స్వీకరించాలి.

సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు।